# మా కష్టాలు తీర్చిన మీకే మా ఓటు

**● రాంగోపాల్‌పేట్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన సందర్భంగా మంత్రి తలసానికి స్థానికుల భరోసా**



బేగంపేట్‌లో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ నవంబర్ 3: బీఆర్ఎస్ పార్టీ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్ట ప్రాంతంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని చుట్టలబస్తీ, నల్లగుట్ట ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసానికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతుతో ఘన స్వాగతం పలికారు. సనత్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి కష్టాలను తీర్చిన శ్రీనన్న మా ఓటు మీకే అంటూ బస్తీ వాసులు ప్రకటించారు. ఈ సంధర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పేద మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదన్నర ఏండ్లలో ఎవరు ఊహించని స్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 2014కు ముందు నల్లగుట్ట ఏ విధంగా ఉంది ఇప్పుడు ఏ విధంగా ఉంది అనేది స్థానికులు చూసి ఓటు వేయాలని కోరారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలకు కూడా అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూ వచ్చానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు యథావిదిగా కొనసాగుతాయని తెలిపారు. అభివృద్ధి కోసం పాటు పడుతున్న వారికి అండగా నిలవాలని సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చేప్పే వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో వివరించిన అంశాలను మంత్రి స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కిశోర్‌కుమార్, ఆంజనేయలు, విజయ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువత..**

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని బీఆర్ఎస్ పార్టీ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన 30 మంది యువకులు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా తలసా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ... యువత చేరికలతో పార్టీ మరింత బలోపితం అవుతుందని పేర్కొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదన్నర ఏండ్లలో ఎవరు ఊహించని స్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.



వెస్ట్ మారేడ్‌పల్లిలో పార్టీలో చేరిన యువకులతో మంత్రి తలసాని





బేగంపేట్ పాటిగడ్డలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మంగళ హారతులు పడుతున్న స్థానిక మహిళలు



బేగంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



ప్రచారంలో భాగంగా స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## తలసానికి మద్దతుగా ప్రచారం..



సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి అధ్యక్షుడు మాణిక్‌రావు పాటిల్ నేతృత్వంలో వయోధికులు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సనత్‌నగర్ కేఎల్ఎన్ పార్కులో ఉదయం 6 గంటల నుంచి వాకర్లను కలిసి కరపత్రాలు అందిస్తూ మద్దతు కోరుతున్నారు. మండలి ప్రతినిధులు సహదేవ్‌గౌడ్, మాణిక్‌రావు, ఎస్.మాధవరావు, అరవింద్ గౌడ్, సురేందర్‌నాయిా పాల్గొన్నారు. **– అమీర్‌పేట్, అక్టోబర్ 3**



తలసానికి మద్దతుగా బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత – (బన్సీలాల్‌పేట్)



భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, ఎం.మహేందర్ తదితరులు (బన్సీలాల్‌పేట్)

## అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు

బేగంపేట్ నవంబర్ 3: అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి. జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బేగంపేట్‌లోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మద్యం షాపుల ద్వారా అమ్మబడే మద్యం తప్పా మరేదైనా అక్రమ మద్యం కిందకే వస్తుందన్నారు. మద్యాన్ని గుర్తించడానికి ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లలో వెరిట్( verit )అనే యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని ఆ యాప్‌లో మద్యం బాటిల్‌పై ఉన్న హోలోగ్రామ్‌ను స్కాన్ చేస్తే అట్టి బాటిల్ వివరాలు మొబైల్ ఫోన్ తెరపై ప్రత్యక్ష్యమవుతాయని అన్నారు. మద్యం పేరు బాటిల్ సైజ్, ఎంఆర్‌పీ, తయారైన కంపెని, డిపో పేరు, ఏ షాపు నుంచి అమ్మబడిందో వివరాలు తెలుస్తాయని అన్నారు. స్కాన్ చేసినప్పుడు ఈ వివరాలు రాకపోతే అట్టి మద్యం అక్రమ మద్యం అని భావించి వెంటనే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. 87126 59644 నంబర్‌కు సమాచారం అందించాలని చెప్పారు.

**౨౨ మంది అరెస్ట్...**

ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి కే పవన్ కుమార్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2023 నెలలో విస్తృతంగా దాడులు నిర్వహించి 30 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులలో 22 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద 172 లీటర్ల సుంకం చెల్లించని మద్యం 18లీటర్ల లిక్కర్ (డిఫెన్స్) తెలంగాణ మద్యం 96 లీటర్లు, బీరులు (600), నల్ల బెల్లం 55 కిలోలు, పటిక 86 కిలోలు ఎండు గంజాయి 575 గ్రాములు గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఒక వ్యక్తి ఆరు మద్యం బాటిళ్ల కంటే ఎక్కువ తీసుకువెళితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

## అక్రమ మద్యంపై ఉక్కుపాదం

అమీర్‌పేట్, నవంబర్ 3 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని అమీర్‌పేట్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో సైదిరెడ్డి తెలిపారు. అక్రమ మద్యం పట్ల 1800–4252523 టోల్ ఫ్రీ నంబరులో సమాచారం అందించాలని కోరారు. వెరిట్ యాప్ ద్వారా అక్రమ మద్యాన్ని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అమీర్‌పేట్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 22 కేసులు, 1478 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.